
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 05
సెప్టెంబర్ 2024





# ఖమ్మంలో మంత్రి తుమ్మల విస్తృత పర్యటన



## వరద బాధితులకు సహాయ కార్యక్రమాలను దగ్గరుండి అందజేస్తున్న తుమ్మల


**ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:** వర్షంలో సైతం పర్యటిస్తున్న మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు 48 వ డివిజన్ వరద ముప్పు కి గురైన ప్రాంతలో పర్యటించి ప్రజల సమస్య తెలుసుకొని అధికారులతో పారిశుద్ధ్య పనులు, అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు గారు పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం

## ఎవరూ అధైర్య పడొద్దు

### ఖమ్మం రూరల్, నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం రూరల్ , సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :** ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయిగూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువుమదారం, కట్టుకాచారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూర్తి చేయాలన్నారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చొప్పున చెక్కుల పంపిణీ

## అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి సెప్టెంబర్04 ప్రజా జ్యోతి : భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.



శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన





ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వరద ముంపుకు గురైన రాజీవ్ గృహకల్ప, నాలుగవ తరగతుల ఉద్యోగుల కాలనీ, వికలాంగుల కాలనీ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి చొరవ తో కాలనీలో నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం ముంపు ప్రాంత బాధితులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

# గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించాలి

## ఎస్సై షాకీర్

కల్లూరు సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి): మండలం లో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు కొరకు ఐదుగురు సభ్యుల కమిటీతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై షేక్ షాకీర్ అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,స్థలం కొరకు తాసిల్దార్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.మైక్ అనుమతుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కరెంటు కొరకు ఆన్లైన్లో అనుమతులు పొందాలని తెలిపారు.విగ్రహం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇద్దరు సభ్యులు ప్రతిరోజు విగ్రహం దగ్గర కచ్చితంగా ఉండాలని మండలంలో దీనికి సంబంధించిన కమిటీ ప్రతి రోజు మండపాలను పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు.డీజే కు ఎటువంటి పర్మిషన్ లేదని అనుమతులు లేకుండా ఎవరైనా ఉపయోగిస్తే కమిటీ సభ్యులపై డీజే ఓనర్ పై కేసు నమోదు చేస్తామని తెలిపారు.ప్రతిరోజు పూజా కార్యక్రమాల కొరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల



లోపు మైకును ఉపయోగించాలని తెలిపారు.విగ్రహ నిమజ్జన సమయంలో ఖచ్చితంగా సాయంత్రం 8 గంటల లోపే జరగాలని మండలంలోని విగ్రహ మండపాలు ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే కమిటీ సభ్యులు నడుచుకోవాలని తెలియజేశారు.నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

# వరద బాధితులకు మేయర్ దుప్పట్లు పంపిణీ





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి: ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసినారు.వరద ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ముంపు ప్రాంత ప్రజలకు బాసటగా నిలుస్తూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపుల్లకందం నాగేంద్ర , జనరల్ సెక్రటరీ శ్రీ చిట్టూరి వీర ప్రభాకర్ చౌదరి, గౌరవ అధ్యక్షులు శ్రీ బోడెపూడి నాగేశ్వరరావు , ఉపాధ్యక్షులు శ్రీ మనోహర్, ట్రెజరర్ శ్రీ పునుకొల్లు.పృథ్వీ, శ్రీ గోల్ల మురళి తదితరులు పాల్గొన్నారు

# వర్షంలో సైతం తుమ్మల విస్తృత పర్యటన





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:కల్వొడ్డు లో ఉన్న సారధి నగర్ లో వర్షంలో విస్తృతంగా పర్యటిస్తు వారి బాధలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ సత్వరమే అట్టి పని అయ్యే విధముగా చూడాలని ఆదేశాలు జారీ చేస్తూ వరద బాధితులకు నిత్య వస్తువులు పంపిణీ చేసిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు .

# యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు







## వరద బాధితులకు భోజన సదుపాయంతో పాటు నిత్యవసర వస్తువుల పంపిణీ

### ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో బురద మాయంగా తయారైన ఇల్లు శుభ్రం చేస్తున్న మున్సిపల్ అధికారులు

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి: ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వర్షాలకు దెబ్బతిన్న లకు కావలసినటువంటి భోజన నిత్యవసర వస్తువులను అందజేస్తూ పర్యవేక్షిస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఖమ్మంలో కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా ఉత్తలా కుత్తలమైంది. ఎటు చూసినా వరద ప్రవాహం భారీ స్థాయిలో నెలకొనడం తో ప్రజలు తినడానికి తినలేక తాగడానికి నీళ్లు లేక ఉంటానికి వసతి లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మంలో ముమ్మరంగా సహాయ సహకారాలు అందించడానికి మున్సిపల్ అధికారులు అనేక కార్యక్రమాలు చేపట్టారు. రామన్నపేట , దంసాల పురం , కాలవొడ్డు , బొక్కల గడ్డ , వెంకటేశ్వర నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ మున్నేరు మునగ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ అందరికీ భోజన సదుపాయాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకుని కమిషనర్ ట్రైన్ కలెక్టర్ అక్కడే భోజనం చేసి భోజనం ఎలా ఉంది అనేది పరిశీలించారు. వాటర్ సప్లై జరుగుతుందా లేదా నిత్యవసర సరుకులు పంపిణీ జరిగిందా ఇంటింటికి సర్వే ఎలా జరుగుతుంది అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ మీరు పని చేయటానికి ఏం వసతులు కావాలన్నా తక్షణమే తమకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. దంసాలాపురం కి కొన్ని ట్యాంకర్లు నే ఉన్నాయి ఇంకొన్ని ఎంగేజ్ చేసుకోవాలని అక్కడ అధికారులకి చెప్పడంతో కాలవడ్డు లో ప్రైవేట్ వర్కర్స్ కొంతమందిని ఎంగేజ్ చేసుకొని పనిచేయించాలని, సాధ్యమైనంత త్వరగా చెత్త తొలగించేలా చూడాలని అసిస్టెంట్ కమిషనర్ ని ఆదేశించారు.ట్రాక్టర్స్ మున్సిపల్ వి 60 మున్సిపల్ కాంట్రాక్టర్స్ ఎంగేజ్ చేసుకున్నవి 70, గ్రామపంచాయతీ వచ్చినవి 130, మొత్తం 260 ట్రాక్టర్స్ ని చెత్త తరలించడం కోసం ఉపయోగిస్తున్నారు. 37 జెసిబి లు,స్వచ్ఛ ఆటోలు 30,59 వాటర్ ట్యాంకర్స్ 8 ఫైర్ ఇంజన్ మినీ ఫైర్ ఇంజన్ టాంకర్స్ 8 వాటర్ సప్లై కోసం ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.మున్సిపల్ శానిటేషన్ ఎంప్లాయిస్ 650, వరంగల్ నుంచి వచ్చిన శానిటేషన్ వర్కర్స్ 150, నల్గొండ నుంచి వచ్చిన శానిటేషన్ వర్కర్స్ 50, ప్రవేట్ ఎంగేజ్ వర్కర్ 200, మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో శుభ్రం చేయడం కోసం ఉపయోగిస్తున్నారు.సర్వే కోసం 14 టీమ్స్ ఏర్పాటు చేసి 13 డివిజన్లో సర్వే చేస్తున్నారు.చెత్త శుభ్రం చేసిన ప్రతి ప్రదేశంలో వాటర్ ట్యాంక్స్ తో నీళ్లు కొట్టి ఆ ప్రదేశంలో బ్లీచింగ్ పిచికారి చేస్తున్నారు. లార్వా నీ కూడా పిచికారి చేసి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎవరికైనా జ్వరాలు అంటువ్యాధులు లాంటివి ఏమన్నా ఉన్నాయా వస్తున్నాయా అనేది చెక్ చేస్తున్నారు. వారికి ఏదైనా జ్వరం లాంటివి వస్తే మెడిసిన్స్ ఎమ్మటే అందిస్తూ, 13 డివిజన్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు.

## వివిసి విద్యాసంస్థలు బాధితులకు ఆర్థిక సాయం



ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి:వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావుకు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం 2.40,000 (రెండు లక్షల నలభై వేల) రూపాయల నగదు చెక్కును అందజేసిన వివిసి విద్యా సంస్థల యాజమాన్యం, మరియు అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు.

## పుట్టినరోజు వేడుకలు వద్దు... వరద బాధితులకు సహాయం ముద్దు..మువ్వా.



సత్తుపల్లి సెప్టెంబర్4 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు ఈ నెల 6 న తన పుట్టినరోజు సందర్భంగా ఎవరు హంగు, ఆర్భాటంగా నా జన్మదిన వేడుకలు చేయవద్దు అని, కాంగ్రెస్ శ్రేణులకు, కార్యకర్తలకు, అభిమానులకు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జన్మదిన వేడుకలు ముఖ్యం కాదు, నాకోసం ఒక రూపాయి కూడా వృధా ఖర్చు చేయకుండా, వరద బాధితులకు ఎంతైనా పర్వాలేదు సహాయం చేయండి. కనీసం బోకే కూడా తీసుకురావద్దు అని, వరద బాధితులకు మీకు చేతనైనంత సహాయం, నగదు రూపంలో గాని, వస్తువులు, నిత్యవసర సరుకులు రూపంలో సహాయం చేయటం మన కర్తవ్యం అని, మనం చేసే సహాయము వలన కొన్ని కుటుంబాలు కైనా అవసరాలు తీరుతాయని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సహాయం చేయ దలుచుకున్న వారు ఈ నెంబర్ 8008628999 కు సంప్రదించాలని కోరారు.

## వరద బాధితులకు 15,600 ఆర్థిక సహాయం.



ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత.

సత్తుపల్లి సెప్టెంబర్4 ప్రజా జ్యోతి.: గత వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో, మున్నేరు వాగు పొంగి పొర్లిన సమీపంలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు, సత్తుపల్లి మండలం ఫోటోగ్రాఫర్ల యూనియన్ తరపున 15,600 రూపాయలు మండల బాధ్యులు కనకారావు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరికి తోచినంత వారు చేయూతగా ఇవ్వటంతో ఈ సహాయాన్ని అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాషా,బాబీ, డేవిడ్, మూర్తి,మరేష్, సుబ్బారావు,రాము తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా సిపిఐ





### రామన్నపేట కాలనీలో భోజన వితరణ

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:: మున్నేరు బాధితులకు సిపిఐ జిల్లా సమితి బాసటగా నిలుస్తుంది. వరద వచ్చిన నాటి నుంచి బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ మనో ధైర్యం కల్పిస్తూ వీలైనంత మేర సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. తొలి రోజే వరద బాధితులకు మంచినీళ్లు, అరటిపండ్లు అందించి తాత్కాలిక ఉపశమనం కలిగించారు. మరుసటి రోజు పెద్ద ఎత్తున ఆహార పొట్లాలు అందించిన సిపిఐ కార్యకర్తలు బుధవారం రూరల్ మండలం రామన్నపేట కాలనీలో వందలాది మంది బాధితులకు ఆహారాన్ని అందించారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విశాల హృదయంతో బాధితులను అదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఏనాడు లేనివిధంగా ఒక విపత్తు సంభవించిందని వేలాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వీలైనంత త్వరగా ఉపశమన చర్యలు చేపట్టాలని, సహాయ చర్యలను వేగిర పర్చాలన్నారు. ముంపు ప్రాంతాలలో తాగునీరు, విద్యుత్ను పునరుద్ధరించడంతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. అంతకు ముందు త్రీటౌన్ ప్రాంతంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన పేదలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోజర్ల సూర్యం, పోటు పూర్ణచంద్రరావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు మడుపల్లి లక్ష్మణ్, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, శివ, స్థానిక సిపిఐ నాయకులు పీట్ల కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నడిచిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

వైరా, సెప్టెంబర్ 04 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య మండల స్థాయి ఎన్నికలు నిర్వహించారు. మండల స్థాయి అధ్యక్ష పదవికి గట్టి పోటీ ఉండటంతో పోలీస్ బందోబస్తు తో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఓటు హక్కు ను ఆర్యవైశ్యు సంఘం నాయకులు ఆర్యవైశ్య కులస్తులు వినియోగించుకున్నారు. వైరా మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు గత 30 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా జరుగుతున్నాయి దీంతో ఆర్యవైశ్యులు ఎన్నికల ద్వారానే అధ్యక్షున్ని కమిటీని ఎన్నుకోవాలని ప్రతిపాదించడంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్నికలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి కిరణ్ కుమార్ మిటపల్లి రాఘవరావులు పోటీ చేశారు. గత వారం రోజులుగా ఇరువురు అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేపట్టి తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, జిల్లా నాయకులు



చారుగుండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, వంగవీటి రాజశేఖర్, మిట్టపల్లి సత్యంబాబు, వజినేపల్లి చక్రవర్తి, నూకల వాసు, మండల నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించను...ఎంఎల్ఏ మట్టా.

## అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న.... ఎమ్మెల్యే.

సత్తుపల్లి సెప్టెంబర్4 ప్రజా జ్యోతి. : ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ అధికారులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు, వరదలపై నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉంది, రోడ్లు ఏమైనా దెబ్బతిన్నాయా, అదేవిధంగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరా ఎలా ఉంది, నీరు కలుషితమైతే వ్యాధులు వస్తాయని, ఎక్కడా కూడా పైప్ లైన్లు లీక్ అవ్వటం గాని, నీరు కలుషితంగాని అవ్వద్దు అని, కలుషిత నీటి వలన విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని,ఎవరు పని చేయటం లేదని ప్రజల నుంచి ఫిర్యాదు వస్తే సహించని, అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ,ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని హెచ్చరించారు. దెబ్బతిన్న రోడ్లను సైతం మరమ్మత్తులు చేపట్టాలని, ప్రయాణికులకు ఎటువంటి ఇ



బ్బంది జరగవద్దని, ప్రజల శ్రేయస్సే ముఖ్యమని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమా ఆనంద్ బాబు, నీరజ ప్రభాకర్ చౌదరి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి. వాణి



కూసుమంచి సెప్టెంబర్04 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలోని గోపాల్రావుపేట, జీళ్ళచెరువు, చేగొమ్మ, నరసింహులగూడెం, పాలేరు, ఈశ్వరమాదారం, లింగారంతండా, పోచారం మొదలగు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి. రామడుగు. వాణి వ్యవసాయ విస్తరణ అధికారులు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఆయా రైతుల వివరాలను నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా వివిధ పంటలలో ఈ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ





అధికారిని రామడుగు వాణి, 8 క్లస్టర్ల ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

# చల్లగుండ్ల కుటుంబానికి మువ్వా పరామర్శ.



సత్తుపల్లి సెప్టెంబర్4 ప్రజా జ్యోతి.: పట్టణంలోని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకుడు, మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు చల్లగుండ్ల నరసింహారావు వారు మాతృ మూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య బుధవారం వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఆయన వెంట దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) ,సాయి, కోటేశ్వరరావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, గోపాల్ రావు, వినుకొండ వెంకట్రామయ్య, కిరణ్, మధు, రాజేష్, భాస్కర్, కిషోర్ ,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# వరద బాధితులకు వాసవి బజన బృందం చేయుత



వైరా, సెప్టెంబర్ 04 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం వరద బాధితుల సహాయార్థం వైరా వాసవి నటరాజ భజన బృందం సభ్యులు 25 కేజీల బియ్యం, పాత బట్టలను వితరణ చేశారు. ఖమ్మం బివికె ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు పంపిణీ చేయడానికి బుధవారం స్థానిక రామాలయంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజితకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన ఖమ్మం నగరంలోని మున్నేరు పొంగి వరద నీరు ఇళ్ళలోకి రావడం వలన సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మదినేని సునీత, భజన బృందం అధ్యక్షురాలు నూకల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి బజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్లరోడ్డుకు పడ్డ గండిని పూడ్చివేత



చింతకాని, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి : చింతకాని నుండి రేపల్లెవాడ పోవు దారిలో భారీ వర్షాల వలన కొట్టకపోయిన రోడ్డును మనిషిలోతు పెద్ద గుంత పడినందున మంగళవారం ఉదయంఅట్టి గుంతను స్థానిక తాసిల్దార్ అనంతరాజు. చింతకాని ఎస్ఐ నాగుల మీరా దగ్గరుండి గ్రామస్తులు కలిషి.రాళ్లు మట్టి తోటి పూడ్చినారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు

# గడిచిన వంద ఏళ్ళల్లో ఇవే భారీ వరదలు

## వేలాది కుటుంబాలు వీటివల్ల నిరాశ్రయులయ్యారు


## ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం

## కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ









కూసుమంచి సెప్టెంబర్04 ప్రజా జ్యోతి: గడిచిన వంద యేళ్ళల్లో రాష్ట్రంలో ప్రస్తుతం కురిసిన వర్షాలకే భారీ వరదలు వచ్చాయని, వీటి ద్వారా వేలాది కుటుంబాలు నిరాశ్రులయ్యాయని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం తుమ్మల తాండ, పాలేరు, నాను తాండ, నర్సింహులగూడెం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను మంత్రి ఓదార్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, అధికారులను చర్యలకై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయన్నారు. వాగులు, వంకలు పొర్లి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, వేలాదిమంది కట్టుబట్టలతో మిగిలారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సుమారు 5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాధమిక అంచనా ఉందని, రూ. 2 వేల కోట్ల తక్షణ సహాయం అందించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి అన్నారు. తడిసిన ధాన్యం కనీస మద్దతు ధరకు కొంటామని, తడిసిన బియ్యం తీసుకొని సన్న బియ్యం ఇస్తామని ఆయన తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. పంట నష్టంపై క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందుతుందని, కష్ట కాలంలో ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. నర్సింహులగూడెంలో బాధితులకు మంత్రి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# పునరావాస బాధితులకు అండగా ....ఎమ్మెల్యే మట్టా.

## బాధితులకు నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ.

## అండగా ఉంటాను.. ఆధైర్య పడకండి...ఎంఎల్ఏ..మట్టా.





సత్తుపల్లి సెప్టెంబర్4 ప్రజా జ్యోతి.: ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో, లోతట్టు ప్రాంతాల వాసులకు పునరావాసం కేంద్రంగా, మండల పరిధిలోని కందుకూరు రైతు వేదిక, వేంసూర్ బాలుర వసతి గృహం లో ఉంటున్న , ఎర్రగుంటపాడు గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ వాసులు, రాజు గూడెం గ్రామానికి చెందిన ఎస్టీ వారికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ బుధవారం వారికి నిత్యవసర సరుకులు బియ్యం, పప్పు, కూరగాయలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలు గా మీకు తోడుగా ఉంటుంది అని, ఎవరు ఆధైర్య పడవద్దు, అండగా మీకు నేనుంటాను అని 100 కుటుంబాలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండి వారికి ఎటువంటి లోటు జరగకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాలు, వర్షాభావ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విష జ్వరాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కొర్సా చంద్రశేఖర్ రెడ్డి, వెల్ది జగన్మోహన్ రావు, ఫక్రుద్దీన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరుపల్లి డబుల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది.

### వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్.

కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామ సమీపాన గల బుగ్గ వాగు వరద ఉధృతికి బుధవారం పేరుపల్లి మాదారం ప్రధాన రహదారి పై రాకపోకలు నిలిచిపోగా బుగ్గ వాగు సమీపంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ కాలనీలోకి నీళ్లు చేరాయి. బుగ్గ వాగు వరద ప్రవాహం డబల్ బెడ్ రూమ్ లను చేరిన విషయాన్ని తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ హుటాహుటిన పేరుపల్లి గ్రామానికి చేరుకున్నారు. కాలినడకన వరద నీటిలో నడుచుకుంటూ వెళ్లి ప్రతి ఇంటిని పరిశీలించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో బుగ్గ వాగు పొంగిపొర్లడంతో వరద నీరు పోటెత్తి కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నామని, డబల్ బెడ్ రూమ్ కాలనీలోకి నీరు రాకుండా రక్షణ గోడ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపించాలని డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీవాసులతో మాట్లాడుతూ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరద నీరు తగ్గిన తరువాత సంబంధిత అధికారులను పంపించి శాశ్వత పరిష్కారానికి ఒక స్పష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేస్తానన్నారు. గడచిన 50 ఏళ్లలో ఇలాంటి వర్షాలు ఎప్పుడు రాలేదని, పగటిపూటనే డబల్ బెడ్ రూమ్ కు వరద పోటెత్తడంతో అప్రమత్తమయ్యామన్నారు. ప్రభుత్వం నిరంతరం వరదల పైన సమీక్ష జరుగుతుందని ఎవరు అధైర్య పడవద్దు అని ధైర్యం చెప్పారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆహారము, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఇతర పంచాయతీ కార్యదర్శులు, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, భానోత్ వీరభద్రం, ఇతర






గ్రామస్తులు, రాజకీయ నాయకులు డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులను పునరావాస కేంద్రానికి తరలించేందుకు చేపట్టిన సహాయక చర్యలలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వరద ఉధృతి తెలుసుకొని కారేపల్లి ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఎస్సై ఎన్. రాజారాములు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై ముందస్తుగా వరదలను లెక్కచేయకుండా ఇండ్లలో నుంచి పునరావస కేంద్రాలకు తరలించారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులను అందజేసినందుకు ఎమ్మెల్యే వారిని ఈసందర్భంగా అభినందించారు.

# బురద రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్.

### విలేకరుల సమావేశంలో పొంగులేటి,రాందాస్ నాయక్.

కారేపల్లి , సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకులు బుధవారం సింగరేణి మండల పరిధిలో గంగారం తండాలో పర్యటించారు. గత ఆదివారం వరదల్లో మృతి చెందిన మోతిలాల్, అశ్వినిలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి పోగులేటి మాట్లాడారు. వరదల్లో మోతిలాల్, యువ శాస్త్రవేత్త అశ్విని మృతి చెందడం బాధాకరమైన విషయం అన్నారు. భావిభారత దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తని కోల్పోయిందన్నారు. నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో మృతుల కుటుంబానికి ఏదైతే హామీలు ఇచ్చామో వాటిని ఈరోజు అమలు చేశామని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. గత 6 రోజులుగా అధిక వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ వందల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 5,438 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వాన్ని దేశ విపత్తు కింద పరిగణించాలని ముఖ్యమంత్రి కోరారని, తక్షణ సాయం కింద 2000 కోట్లు అడిగితే కేంద్రం స్పందించలేదన్నారు. వర్షాల నేపధ్యం ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం, కార్యకర్తలు నిరంతరం పనిచేస్తుంటే గత పది సంవత్సరాల పాటు పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు ఈ వరదల సమయంలో వచ్చి శవ, బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. కార్యకర్తల కష్టాన్ని వక్రీకరించుతున్నారని ఇది ఏమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. యువ శాస్త్రవేత్త అశ్విని కుటుంబానికి 10 లక్షల రూపా






యల చెక్కులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేంద్ర మనియార్, మేదరి ప్రతాప్, దుగ్గినేని శ్రీనివాసరావు, బానోత్ హిరాలాల్, ధారావత్ వినోద్ కుమార్, గూగులోత్ బీముడు, భానుతు రామ్మూర్తి, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, గూగుల్ శ్రీను, ఎండి యాకూబ్ అలీ, నర్సింగ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. గంగారాం తండా వెళ్లే మార్గమధ్యంలో గల గేట్ కారేపల్లికి చెందిన నూకల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్ నాయకులు ఆయన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ స్కీం కింద అప్లై చేసుకోగలరని అమనకు సూచించారు.

### వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన చింతకాని తాసిల్దార్ అనంతరాజు




చింతకాని, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి : చింతకాని మండల పరిధిలోని పలు గ్రా మాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వ ర్షం కారణంగా చింతకాని గ్రామం ఎస్సీ కాలనీలో నీళ్లతో మునిగిన ఇళ్లకు మరి యు మునేరు ఒడ్డున ఉన్న బొప్పారం గ్రా మంలో వరద తాకిటికి గురైన వరద బాధితులకునిత్యవసర సరుకులను పం పిణీ చేసిన చింతకాని తాసిల్దార్ అన ంతరాజు డిప్యూటీ తాసిల్దార్ . వీరభద్ర నాయక్. ఆర్ ఐ ఉషారాణి. బొప్పారం పంచాయతీ సెక్రె టరీ రేణుక. బొప్పారం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులకు అన్నదానం



వరద బాధితుల పట్ల ఔదార్యం చాటుకున్న జల్లేపల్లి పాత తండా యువకులు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :రాకాసి తండా వరద బాధితుల పునరావాస కేంద్రంలోని బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు. తిరుమలాయ పాలెం మండల పరిధి లోని జల్లేపల్లి పాత తండా కు చెందిన గుగులోత్ వీరన్న, ఏనుగంటి యాకయ్య, గుగులోత్ రమేష్, గుగులోత్ అశోక్, గుగులోత్ రమేష్, గాదరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉంటున్న 300 మంది కి కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు మేమున్నామంటూ భరోసానిస్తు వారికి అల్పాహారంతో పాటు రెండు పూటలా కడుపునిండా కమ్మని భోజనం పెట్టి ఆకలి తీరుస్తున్నారు. పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికే కాదు.. వారి బంధువులకు..కూడా కడుపునిండా భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా గుగులోత్ వీరన్న మాట్లాడుతూ వరద ప్రహానికి గురైన రాకాసి తండా ప్రజలకు మా జల్లేపల్లి పాత తండా యువకులు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, ఏపీఎం అలివేలుమంగ, రాకాసి తండా స్పెషల్ ఆఫీసర్ ఏ సి డి పి ఓ ఉదయశ్రీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్ ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన... మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి : వరద ప్రభావిత ప్రాంతాల్లోనే బీఆర్ఎస్ పార్టీ బంధువుగా నిలిచింది. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులంతా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తిరుగుతూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఆపదగొన్నవారిని ఓదారుస్తూ సర్వం కోల్పోయినవారికి నిత్యావసర సరుకులు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. వరదబాధిత ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా, బంధంపల్లి, బీరోలు సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు. పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రజాప్రతినిధులే కాకుండా పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు సహాయ చర్యల్లో మమేకమవుతున్నారు.

ఎవరిని తట్టినా కన్నీళ్లే.. తిరుమలయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా, బంధం పల్లి, బీరోలు గ్రామాలలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బి ర్ స్ పార్టీ తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తమ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ నేతల ఎదుట బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వరదల్లో సర్వం కోల్పోయామని, కట్టుబట్టలతో రోడ్డుమీద పడ్డామని, తినడానికి తిండి, తాగేందుకు నీళ్లు లేవని కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని వాపోయారు. ఎవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వ మెడలు వంచి సాయం అందించే విధంగా కృషి చేస్తామని కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, సెంట్రల్ బ్యాంక్ కోపరేటివ్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ చామకూరు రాజు, కొప్పుల ఉపేందర్, రంగాపురం బాలకృష్ణ గౌడ్, రెడ్డి తాత రవీందర్, పరికపల్లి చంద్రశేఖర్, పోట్ల జగదీష్, వేల్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బీభత్సానికి కోళ్ల ఫారాలను ముంచెత్తిన వరద భారీగా నష్టం

### పదివేల కోళ్ల మృతి వీదినపడ్డ కోళ్ల ఫారం రైతులు



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి : గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు పది వేల కోళ్లు నీట మునిగి చనిపోయిన వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచన.కాకరవాయి గ్రామనికి చెందిన కొత్తపల్లి కృష్ణయ్య, కొత్తపల్లి సురేష్ పక్క పక్కనే కాకరవాయి గ్రామ సమీపంలో గత ఐదు సంవత్సరాల క్రితం సోలిపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 108లో ఆరు గుంటల స్థలం ఇద్దరూ 12 గుంటలు కొనుగోలు చేసి సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో భూమి కొనుగోలు చేసి షెడ్డ వేసి బాయిలర్ కోళ్ల పెంపకం తో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు 10 వేల కోళ్లు నీట మునిగి మృత్యువాత పడ్డాయి వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఈ స్థాయి వరద చూడలేదని, ఎప్పుడు వరదలు వచ్చినా కొంత మేరకు నష్టం జరిగేదని కోళ్ల ఫారం యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఒక్కసారిగా కోళ్ల ఫారంలోకి రావటంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. మూడు పక్కల నీరు రావటంతో ఎటు వెళ్లలేని పరిస్తితి తలెత్తిందని యజమానులు చెప్పారు. వరద ఉధృతికి ఒక్క కోడి కూడా బతకలేదని, భారీ నష్టం జరిగిందని యజమానులు చెబుతున్నారు. ఫారంలో నిలిచిపోయిన నీటిని బయటకు తరలిస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం నుండి ఆదుకోవాలని కొత్తపల్లి కృష్ణయ్య కొత్తపల్లి సురేష్ లు వేడుకుంటున్నారు.

# సిపిఎం సానుభూతిపరులు తాతా లక్ష్మీనారాయణ మృతి



బోనకల్, సెప్టెంబర్04,ప్రజాజ్యోతి :మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరులు తాతా లక్ష్మీనారాయణ (78) ఆదివారం మధ్యాహ్నం సమయంలో తన ఇంటిలో కాలుజారి కింద పడడంతో తలకు తీవ్ర గాయమైంది.హుటా హుటిన కుటుంబ సభ్యులు బోనకల్ ఆసుపత్రికి చేర్చి ప్రథమ చికిత్స చేయించి,అనంతరం ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రిలో చేర్చి వైద్యం చేయించారు.బుధవారం తెల్లవారుజామున ఆయన మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. మృతునికి ఒక కుమార్తె ఉన్నారు. అల్లుడు ముక్కపాటి అప్పారావు గార్లపాడు మాజీ ఎంపీటీసీ,తాతా లక్ష్మీనారాయణ సోదరులు నలుగురు, పెద్దఅన్నయ్య సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తాతా వెంకయ్య,తమ్ముడ్లుతాత కృష్ణయ్య సిపిఎం సానుభూతి పరులు,తాతా నాగేశ్వరావు సిపిఎం సానుభూతి పరులు, తాతా గోపయ్య శ్రీ వేణుగోపాలస్వామి చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తాతా లక్ష్మీనారాయణ మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు నెలకొన్నాయి .లక్ష్మీనారాయణ అంత్యక్రియల్లో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో ఉన్నత అధికారుల పర్యటన





### ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్. పివి గౌతమ్ పర్యటన

### బాధితుల సహాయక, పునరావాస చర్యలపై ఆరా

### సంపూర్ణ సాయం అందాలని అధికారులకు ఆదేశం

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా లో హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్. పివి గౌతమ్ పర్యటన గ్రామాల్లో వరద బాధితులకు అందుతున్న సహాయం, తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు అందించిన సరకులు, ఇతర సామగ్రిని పరిశీలించి, అధికారుల సేవలపై ఆరా తీశారు. ఎక్కడైనా ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తక్షణమే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. అలాగే అన్ని ప్రాంతాల్లోని బాధితులకు సంపూర్ణ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బందిని నియమించామని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. వరదలు తగ్గుతుప్పటికీ ముంపు ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాకాసి తండాలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవలు సక్రమంగా అందజేయాలని ఆదేశించారు కార్యక్రమంలో. ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎమ్మార్వో పివి రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి అనుష, ఏఎన్ఎం రచ్చ సీత తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

బోనకల్,సెప్టెంబర్ 04,ప్రజాజ్యోతి:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బోనకల్ మండల కాంగ్రెస్ బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార వెంకట మోహన్ రావులు రామదుగు ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే ప్రవేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకోని సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోగా భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన చెక్కుని బుధవారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల రమేష్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్



నాగుల్ మీరా యూత్ నాయకులు తోట మనోహర్ షేక్ బాబా షేక్ ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.